క్లుప్తంగా

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ, మున్సిపల్ మాజీ చైర్మన్

హుజూర్‌నగర్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) నియోజకవర్గ స్థాయి బాలుర క్రీడలు శుక్రవారం హుజూర్‌నగర్ క్యాంప్ హైస్కూల్‌లో ప్రారంభమయ్యాయి. 14 నుంచి 17 ఏళ్లలోపు బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ చరమందరాజు, ఎస్‌ఐ మోహన్‌బాబు, ఎంపీడీఓ లావణ్య, ఎంఈఓ సైదానాయక్, నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, నరేందర్ రెడ్డి పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

మోతె : మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణానికి శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, నూతన భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మావతి తన నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలుగు వీరన్న, పులి ఈదయ్య, సతీష్‌బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29వ సారి రక్తదానం



రక్తదానం చేస్తున్న కానిస్టేబుల్ బాబానాయక్

గరిడేపల్లి : మండలంలోని గారకుంట తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగేశ్వర్‌రావుకు ఓపెన్ హార్ట్ ఆపరేషన్ నిమిత్తం బి నెగిటివ్ బ్లడ్ అవసరం కావడంతో అదే గ్రామానికి చెందిన గుగులోతు బాబానాయక్ హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌కు వెళ్లి శుక్రవారం రక్తదానం చేశారు. కాగా, కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బాబానాయక్ ఇప్పటికీ 29 సార్లు రక్తదానం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తం, ప్లేట్ లేట్స్ దానం చేయడం తన బాధ్యత అని అన్నారు.

జీపీఓలు బాధ్యతల స్వీకరణ

మునగాల : మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాల్లో నియమితులైన గ్రామ పాలన అధికారులు(జీపీఓ)లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ వి.సరిత తెలిపారు. శుక్రవారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గణపవరం, కొక్కిరేణి రెవెన్యూ గ్రామాలకు పి.పాపయ్య, షేక్ బాలసైదా (మాధవరం, నేలమర్రి), వి.రవితేజ (ఆకుపాముల), పి.గోపినాథ్ (బరాఖత్ గూడెం), బి.జానకిరాములు(మునగాల), డి.పద్మ (తాడువాయి, కలకోవ, ఎస్ఎంపేట), ఎం.అనంతయ్య.. రేపాలలో బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు రామారావు, మంజుల పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్‌కు సత్కారం



ఆటో డ్రైవర్‌ను సత్కరిస్తున్న వేమూరి సత్యనారాయణ

మునగాల : కోదాడ పట్టణంలో ఓ వృద్ధ మహిళ ఆటో ఎక్కి దిగే సమయంలో రూ.లక్ష నగదు, రెండున్నర తులాల బంగారం ఉన్న బ్యాగును ఆటోలో మరిచిపోగా ఆ ఆటో డ్రైవర్, నల్లబండగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి వెంకటేశ్వర్లు బ్యాగును గమనించి సదరు వృద్ధ మహిళకు అందజేసి నిజాయితీ చాటుకున్నాడు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురానికి వెంకటేశ్వర్లు పని నిమిత్తం వెళ్లగా సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ తన నివాసంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బారి లక్ష్మయ్య, చెర్వుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి, వేముల రామయ్య, బొమ్మ ఎలమంచయ్య, బుద్ధి సాయి, అల్లి వెంకటేష్, తోట గిరి, ప్రవీణ్ పాల్గొన్నారు.

లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలి

గరిడేపల్లి : యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు కళాబృందంతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లను సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని సూచించారు. ఎవరైన పాఠశాల పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయించిన, సేకరించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎస్ఓ శైలజ, పోలీసు సిబ్బంది సైదమ్మ, యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, గురులింగం, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా కోసం తిప్పలు

హుజూర్‌నగర్ : యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని పీఏసీఎస్‌కు యూరియా వచ్చిందనే సమాచారంతో శుక్రవారం ఉదయం నుంచే పీఏసీఎస్ వద్ద దాదాపు మూడు వందల మంది రైతులు క్యూకట్టారు. మొదట చెప్పులను లైన్‌లో పెట్టి ఇంటికి వెళ్లి పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారు. సొసైటీకి మొత్తం 222 బస్తాల యూరియా రాగా ఒక్కొక్కరికి ఒకటి, కొంతమందికి రెండు కట్టల చొప్పున పంపిణీ చేసినట్లు పీఏసీఎస్ అధికారులు తెలిపారు. యూరియా అందని రైతులకు మళ్లీ వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పి పంపించారు.

రఘునాథపాలెంలో..

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో గల పీఏసీఎస్ గోదాం వద్ద శుక్రవారం రైతులు, మహిళలు సుమారు 400 మంది యూరియా కోసం క్యూలైన్లలో బారులుదీరారు. 200 యూరియా బస్తాలు రైతులకు పంపిణీ చేయగా మరో 200 మంది రైతులు యూరియా అందక నిరాశతో వెనుతిరిగి వెళ్లారు. వారందరికీ శనివారం యూరియా అందజేస్తామని పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబునాయక్, సీఈఓ తిరుపతయ్య తెలిపారు.



హుజూర్‌నగర్ : బూరుగడ్డలో యూరియా కోసం చెప్పులు క్యూలో పెట్టి నిరీక్షిస్తున్న రైతులు

ఏఓ కార్యాలయం ఎదుట ఆందోళన

కోదాడరూరల్ : రైతులకు యూరియా అందించడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. రైతులకు సకాలంలో యూరియా అందజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం ఎదుట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్దన్ ఉన్నారు.



మఠంపల్లి : రఘునాథపాలెంలో యూరియా కోసం బారులుదీరిన రైతులు

సరిపడా యూరియా దిగుమతి అయ్యేలా చూడాలి

కోదాడరూరల్ : సాగర్ ఆయకట్టు అయిన కోదాడ నియోజకవర్గానికి సరిపడా యూరియా దిగుమతి అయ్యేలా కృషిచేయాలని పలువురు అఖిలపక్ష నాయకులు వ్యవసాయాధికారులను కోరారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లు, అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొందరు నాయకులు యూరియాను వారి ప్రాంతాలకు తరలించుకపోతున్నారని దీంతో సూర్యాపేట జిల్లాకు తక్కువగా అందుతోందని ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్ కలుగజేసుకొని యూరియా సమానంగా పంపిణీ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఏడీఏ ప్రశాంతి, ఏఓ రజిని, అఖిల పక్ష నాయకులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, కనగాల నారాయణ, ఓరుగంటి ప్రభాకర్, చిట్టిబాబు, రాధాకృష్ణ, డీలర్ అసోసియేషన్ నాయకులు ఉన్నారు.



కోదాడరూరల్ : వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కిసాన్ మోర్చా నాయకులు

రైతులందరికీ అందుబాటులో యూరియా

మఠంపల్లి : మండలంలోని రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందించలేపోతున్నామని మఠంపల్లి పీఏసీఎస్‌కు చెందిన నలుగురు డైరెక్టర్లు గురువారం రాజీనామా చేయడంతో శుక్రవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, సీఈఓ, డైరెక్టర్లతో పాటు, ఎస్ఐతో ఏఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఠంపల్లి, రఘునాథపాలెం, భీల్యా నాయక్‌తండాలలో గోదాంల వద్ద యూరియాను అందజేస్తున్నామని, కొందరు మూడుచోట్ల యూరియా బస్తాలు పొంది నిల్వ చేస్తున్నారనే సమాచారం అందిందన్నారు. మూడు గోదాముల లో సుమారు 1500 యూరియా బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. కాగా, అక్రమాలకు పాల్పడేవారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని ఎస్ బాబు అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, డైరెక్టర్లు రామనర్సయ్య, కరుణ, సీఈఓ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు కస్తూరి నర్సయ్యను శుక్రవారం ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు నిద్రాహారాలు మాని వ్యవసాయ సహకార సంఘాలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకిరామాచారి, కోఆప్షన్ మాజీ సభ్యుడు జానిమియా, చిలుకూరు సహకార సంఘం చైర్మన్ జనార్దన్, నాయకులు తాలూరి శ్రీనివాస్, కొడారు రాంబాబు, బెల్లంకొండ సైదులు, నర్సయ్య, శ్రీను, భిక్షం తదితరులున్నారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా



బక్కమంతులగూడెం వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న కార్మికులు, నాయకులు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ పంచాయతీ కార్మికుడు బుర్రా ఏడుకొండలు నాలుగు రోజుల క్రితం వాటర్‌ట్యాంకు క్లీన్‌చేసే క్రమంలో జారి పడటంతో తలకు తీవ్రగాయాలై చికిత్సపొందుతూ గురువారం మృతిచెందాడు. విధుల్లో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఏడుకొండలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ, సీపీఎం, సీపీఐ నాయకులు.. కార్మికులతో కలిసి బక్కమంతులగూడెంలో నిమ్మపల్లి- హుజూర్‌నగర్ రహదారిపై సుమారు 3 గంటల పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఏడుకొండలు కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వారు కోరారు. రోడ్డుపై రాస్తారోకోతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. మఠంపల్లి ఎంపీడీఓ వెంకటాచారి సంఘటన స్థలానికి చేరుకుని ఏడుకొండలు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ఏడుకొండలు మృతదేహం వద్ద నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాస్తారోకోలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సోంపంగు రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా కోశాధికారి వెంకటనారాయణ, మండల కన్వీనర్ రసమియా, సీపీఎం, సీపీఐ మండలాల కార్యదర్శులు బాలునాయక్, పున్నయ్య, సైదానాయక్, రహీం, దేవదానం, మైసయ్య, రవి, వీరస్వామి, నరేష్, శ్రీను, కోటేశ్వరి, విమల, సంతోషం, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

● డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడరూరల్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ నుంచి రాష్ట్రంలోకి అక్రమంగా వస్తున్న ఇసుక లారీలు, ట్రాక్టర్లపై ప్రత్యేక నిఘా పెట్టి వాటిని సీజ్ చేసి మైనింగ్, రవాణాశాఖ అధికారి ద్వారా తనిఖీలు చేయించి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. నకిలీ బిల్లులు సృష్టించి ఇసుక తరలిస్తే చర్యలు తప్పవన్నారు. పేకాట, పశువుల రవాణా, రేషన్ బియ్యం, గంజాయి వంటి అక్రమ వ్యాపారాల్లో ఎంతటి వారున్న వదిలేది లేదని, చట్టరీత్యా చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే 8790207855, 87126 86057 నంబర్లకు ఎస్ఎంఎస్ లేదా వాట్సప్‌లో సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి : ఆర్డీఓ

మోతె : భూ సమస్యల పరిష్కారానికి జీపీఓలు కృషి చేయాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జీపీఓలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడారు. రైతులకు జీపీఓలు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.వెంకన్న, డీటీ పుష్ప, ఆర్ఐలు కరుణాకర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలి

మోతె : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని కౌన్సిల్ ఆఫ్ గ్రీన్ రెవల్యూషన్ బోర్డు సభ్యుడు మాధవరెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రారంభోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఔషధం, కూరగాయల తోటలు, కంపోస్టు పిట్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులతో మదర్ ట్రీ ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం బీఎల్ఎన్ చారి, ఉపాధ్యాయులు కృష్ణయ్య, కోటేశ్వరరావు, సీజీఆర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ కత్తి కోటయ్య, గ్రీన్ క్రాస్ ఇంజనీర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, అధికారులు

కోదాడ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో గ్రీనరీ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మొక్కలు నాటుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఈఓ సలీం షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



ప్రవీణ్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న జిల్లా మేనేజర్ నాగప్రసాద్

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ మేనేజర్ నాగప్రసాద్ కోరారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తీగల నాగప్రవీణ్ (32) ఇటీవల మృతి చెందారు. మృతుడు నాగప్రవీణ్ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకానికి రూ. 436 లు బీమా చెల్లించాడు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరిపురం ఎస్‌బీఐ మేనేజర్ దినేష్‌కుమార్, సీఎస్‌పీ ఏరియా మేనేజర్ రాజు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, ఉదయ్, కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ వైఫల్యంతో గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

హుజూర్‌నగర్ : టీజీపీఎస్సీ వైఫల్యంతో గ్రూప్- 1 అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్వీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ ఆరోపించారు. హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్- 1 పరీక్ష రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని గ్రంథాలయం వద్ద నిరుద్యోగులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష నిర్వహణలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నందున హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పి.నాగరాజు, నాయకులు పి.సతీష్‌కుమార్, నగేష్ రాథోడ్, ఇంతియాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, తదితరులు

నేరేడుచర్ల : మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిసెంట్లుగా పని చేస్తూ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన తాటికొండ రవీందర్‌రెడ్డి, యడవల్లి కృష్ణయ్య, పీడమర్తి వీరబాబును సూర్యాపేట జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎంఈఓ పొట్లూరు సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాస్‌రావు, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, యడవల్లి జానయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పేదల పక్షపాతి సీతారాం ఏచూరి

కోదాడ : బహుముఖ ప్రజ్ఞాశాలి, పేదల పక్షపాతి సీతారాం ఏచూరి అని, ఆయన మరణం కమ్యూనిస్టులకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు అన్నారు. శుక్రవారం కోదాడలోని సుందరయ్య భవన్‌లో దివంగత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన ఏచూరి చూపిన మార్గంలో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు పట్టణ అధ్యక్షుడు మిట్లగడుపుల ముత్యాలు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ సూర్యనారాయణ, కుక్కడపు నళిని, దాసరి శ్రీను, ఎస్‌కే. రహిమాన్, నక్కగోపి, కాసాని కిశోర్,రాపోలు సూర్యనారాయణ, వై.వీరాంజనేయులు, వెంకటరెడ్డి, పాపాచారి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

హుజూర్‌నగర్ : సీపీఎం జాతీయ నాయకుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, నాయకులు దుగ్గి బ్రహ్మం, బాలునాయక్, శీలం శ్రీను, వీరమల్లు, సోమయ్య, వెంకటనారాయణ, వెంకన్న, వీరస్వామి, వీరబాబు, వెంకటేశ్వరనాయక్, వెంకటి, వేణు, సావిత్రి, మట్టమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాసపురంలో..

మండలంలోని శ్రీనివాసపురంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పి హుస్సేన్, నాయకులు వెంకటచంద్ర, ఖాసీం, సైదా, గోపరాజు, సైదమ్మ, నంద, అన్నపూర్ణ, శైలజ, వెంకటమ్మ, పుష్ప, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కొక్కిరేణిలో..

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో సీపీఎం సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సైదయ్య, మల్లెల వెంకన్న, ఎస్‌కె.మస్తాన్, ఎస్‌కె.లతీఫ్‌బాబు, కేశబోయిన భద్రయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాల : కొక్కిరేణిలో సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు, రేఖ లింగయ్య, రావులపెంట బ్రహ్మం, నాయకులు నిడిగొండ శంభయ్య, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, మామిడి లింగయ్య, నల్లబోతుల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బేతవోలులో..

చిలుకూరు : మండలంలోని బేతవోలులో శుక్రవారం దివంగత సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగేటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి పిల్లి వీర మల్లయ్య, బత్తిని వెంకటయ్య, నారసాని వెంకటేశ్వర్లు, యగ్గడి లింగయ్య, అమరబోయిన కృష్ణ, సైదులు, పెదరాములు, మస్తాన్, లచ్చయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

రత్నవరం, కరివిరాల గ్రామాల్లో..

నడిగూడెం : మండలంలోని రత్నవరం, కరివిరాల గ్రామాల్లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం సీనియర్ నేత సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ

చింతలపాలెంలో..

మేళ్లచెరువు : చింతలపాలెం మండల కేంద్రంలో సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వట్టెపు సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సుందరమోశ్వరరెడ్డి, జానిమియా, మస్తాన్, భూలక్ష్మి, సైదులు, గోవిందరెడ్డి, మల్సూర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయాలు సాధించాలి

గరిడేపల్లి : సీతారాం ఏచూరి ఆశయాలు సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం, కీతవారిగూడెం గ్రామాల్లో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లౌకిక విలువల కోసం పోరాడిన ఏకైక వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలక కాశయ్య, పెంటయ్య, సైదమ్మ, వీరస్వామి, రాంబాబు, కనకయ్య, తుమ్మల సైదయ్య, వీరరాఘవయ్య, శ్రీనివాస్, వెంకయ్య, నారాయణ, సైదులు, ధనమూర్తి, జంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో సాంకేతికతను ఉపయోగించాలి

కోదాడ : మారుతున్న కాలనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులకు అర్థవంతంగా విద్యాబోధన చేయాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం కోదాడ బాలుర పాఠశాలలో జరిగిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న భౌతికశాస్త్ర సీనియర్ ఉపాధ్యాయుడు రాపర్తి రామనర్సయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజమహేందర్, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులదే

మునగాల : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండలంలోని నేలమర్రిలో రజకార్ల కాల్పుల్లో అమరుడైన యంగలి పాపయ్య స్థూపం వద్ద శుక్రవారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురువేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బి.ఉపేందర్, ఎం.గోపయ్య, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కె.కోటయ్య, బి.సుందరయ్య, పార్టీ నాయకులు బి.రాములు, కె.ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సికిందర్, షేక్ నబీ, నాగమణి, రజిత, సత్యమణి, లింగస్వామి పాల్గొన్నారు.



నేలమర్రిలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సంక్షిప్త సమాచారం

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : ట్రాన్స్‌పోర్టు కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాంబాబు కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన యూనియన్ (సీఐటీయూ) మండల ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు. నాయకులు శీలం శ్రీను, సోమయ్య, సైదులు, ఉపేందర్, అనిల్ కుమార్, వినోద్, విజయ్, సైదా, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న కల్వర్టు పరిశీలన

చిలుకూరు : మండల కేంద్రంలోని శివాలయం వద్ద ఉన్న బ్రహ్మదేవుడు చెరువు అలుగు నీరు వెళ్లే వాగుపై ఉన్న కల్వర్టు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని స్థానికులు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో కల్వర్టును శుక్రవారం ఎంపీడీఓ పరిశీలించారు. కల్వర్టు నిర్మాణానికి అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆయన వెంట ఏఈ సాయిరాం, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య ఉన్నారు.

ఓటరు జాబితాలో సవరణలు చేపట్టాలి

మునగాల : రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఇటీవల విడుదల చేసిన ఓటరు జాబితాలో సవరణలు చేపట్టాలని మండలానికి చెందిన న్యాయవాది మిర్యాల మంగయ్యగౌడ్ కోరారు. ఈమేరకు ఈమెయిల్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం ఆయన లేఖను పంపినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో కొత్తగా నమోదు చేసుకున్న కొందరి పేర్లు లేవని, కొందరి పేర్లు వారి వార్డుల్లో కాకుండా వేరే వార్డుల్లో నమోదైనట్లు తెలిపారు. మృతిచెందిన వారి పేర్లు కూడా తొలగించలేదని వివరించారు. వీలైనంత త్వరగా ఓటరు జాబితాను సవరించి నూతన ఓటరు జాబితాను గ్రామాల గ్రామపంచాయతీల నోటీస్ బోర్డులపై ఉంచాలని లేఖలో కోరారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నేరేడుచర్ల : పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందించిన టై, బెల్టులను శుక్రవారం ఎంఈఓ పుట్లూరి సత్యనారాయణరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, పాఠశాల హెచ్ఎం చల్లా వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అనసూర్య, విజయ, బూదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాత సహకారంతో..

మఠంపల్లి : మండలంలోని అంత్యాతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానికుడు బానోతు రాముడునాయక్ అందించిన టై, బెల్టులను శుక్రవారం ఎంఈఓ వెంకటాచారి, కాంప్లెక్స్ హెచ్ఎం శేషిరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం దాత రాముడునాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌కె.మస్తాన్, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, బాలాజీ, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి

మేళ్లచెరువు : వికలాంగులకు, ఆసరా పింఛన్‌దారులకు పింఛన్లు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. సంఘం మండల అధ్యక్షుడు రాకేష్, బాలచంద్రుడు, యేసు గోపి, సైదులు, విజయ్, రవీందర్, శంభయ్య, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

సీపీఐ నేత ధనుంజయనాయుడుకు సన్మానం

గరిడేపల్లి : సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన దూళిపాళ ధనుంజయ నాయుడుకు శుక్రవారం గరిడేపల్లిలో మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు కడియాల అప్పయ్య, కందుల వెంకన్న, సైదులు, విజయ్ పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి బియ్యం అందజేత

నడిగూడెం : మునగాల మండలం ముకుందాపురంలో గల అనాథ ఆశ్రమానికి నడిగూడెంకు చెందిన యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యం, అరటి పండ్లు అందజేశారు. యూత్ నాయకుడు తంగెళ్ల లింగయ్య, సభ్యులు మండవ అనిల్, ధనాచారి, అజయ్, మహేష్, రామకృష్ణ, రంగయ్య, ధనయ్య, కార్తీక్ పాల్గొన్నారు.